క్లుప్తంగా

కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



అభినందిస్తున్న హెచ్ఎం, డైరెక్టర్

హుజూరాబాద్: పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థిని హుమేరా తస్నీమ్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించినట్లు హెచ్ఎం గీతాషాజు తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. కరాటే ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు షాజు థామస్, నూకల శ్రీనివాస్, గంద్ర సుధాకర్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్ ఉన్నారు.

గ్రంథాలయం చైర్మన్‌ను కలిసిన నాయకులు



రియాజ్‌తో ఎస్ఎస్‌యూఐ నాయకులు

జమ్మికుంట: రాష్ట్ర గ్రంథాయం చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను పట్టణానికి చెందిన హైకోర్టు అడ్వకేట్, ఎస్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి షకీబ్ బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాయాలను సందర్శించి, నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

టీటీడీ బోర్డు మెంబర్‌ను..



నర్సింహారెడ్డితో యూత్ కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్: టీటీడీ బోర్డు మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన నన్నూరి నర్సింహారెడ్డిని యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, అల్లెపు విజయ్, ఆకునూరి అజిత్, కమటం సందీప్‌లు ఉన్నారు.

అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న రాముయాదవ్, తదితరులు

హుజూరాబాద్: పట్టణంలో అనుమతి లేని పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాముయాదవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సౌకర్యాలు లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయని, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మునిగంటి నాగేందేర్, వంశీ, సన్ని, మనోజ్, వరుణ్, మణితేజ్ తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మృతి

చిగురుమామిడి: చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపెల్లి రవి మంగళవారం టాటాఏసీ ఢీకొని గాయపడగా.. చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై బి.రాజేశ్ తెలిపారు. వాహనాన్ని అతివేగంగా నడిపి రవి మృతికి కారణమైన టాటాఏసీ డ్రైవర్ కె.రాజు, యజమాని కె.శ్రీనివాస్‌పై రవి భార్య దరిపెల్లి జ్యోత్స్న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

హుజూరాబాద్: మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతి, కుడితాడు బాపురావు బుధవారం ప్రకటనలో ఖండించారు. సమాజానికి వాస్తవాలు చెప్పే పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, ఇలాంటి దాడులు హేయమైన చర్య అని, మోహన్‌బాబుపై కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏళ్లుగా సొంత భవనాల్లేవు



మక్త పాఠశాల భవనంలో జీపీ



పూర్తికాని ముత్తారం జీపీ భవనం

- ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మక్త జీపీ
- ప్రారంభోత్సవానికి నోచుకోని ముత్తారం జీపీ భవనం

శంకరపట్నం: గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు గ్రహణం వీడడం లేదు. మండలంలోని ముత్తారం, రాజాపూర్, మెట్‌పల్లి, అంబాల్‌పూర్, లింగాపూర్, కరీంపేట, ఆముదాలపల్లి గ్రామపంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో కరీంపేట, ఆముదాలపల్లిలో నూతన భవనాలు నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. మెట్‌పల్లి, ముత్తారం జీపీ భవనాల పనులు తుదిదశకు చేరుకున్నాయి. మిగులు పనులు పూర్తి చేస్తే ప్రారంభానికి నోచుకోంటాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మక్త గ్రామాన్ని ఆరేళ్ల క్రితం జీపీగా ఏర్పాటు చేసింది. మక్తతో పాటు కల్వల, గొల్లపల్లి, చింతగుట్ట జీపీలుగా ఏర్పాటయ్యాయి. మక్త జీపీ కార్యాలయాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో కొనసాగిస్తున్నారు. ఇతర గ్రామాల్లో అద్దె ఇళ్లలో కొనసాగుతుండగా ఇటీవల చింతగుట్టలో జీపీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన పనులు పూర్తికాలేదు.

ఎమ్మెల్యే నిధులపై ఆశలు

శిథిలావస్థకు చేరుకున్న గ్రామ పంచాయతీలతో పాటు ఆరేళ్ల క్రితం ఏర్పాటు జీపీలకు నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.పదికోట్లు ప్రభుత్వం కేటాయించడంతో జీపీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయితీలకు పాలకవర్గాలు లేకపోవడంతో ప్రజల నుంచి వినతులు వెల్లువలా వస్తున్నాయి.

జీపీ భవనాలు నిర్మిస్తాం

గతంలో మంజూరైన నిధులతో జీపీ భవనాలు నిర్మిస్తాం. చింతగుట్ట జీపీ భవన నిర్మాణానికి గతంలో నిధులు మంజూరయ్యాయి. కొత్తగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశాలు వస్తే నివేదికలు తయారు చేస్తాం.

– మల్లేశం, ఏఈ



రామడుగు: మండల కేంద్రంలోని గడికోట వద్ద రోడ్డు పాడైపోవడంతో వాహనదారులు నిత్యం ఇబ్బందిపడుతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సాయికృతి, ఆర్అండ్‌బీ ఏఈ, సెల్ నం.: 9008479686

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



విజేతలకు మెడల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు సమావేశం బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో ఆటలు అంటే విముఖత స్థాయి నుంచి ప్రపంచంలో ఉన్నత స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేదే ఉద్దేశమని అందుకోసం గ్రామీణ స్థాయి నుంచి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని శరీరక దారుఢ్యం, మానసికోల్లాసం కలిగిస్తాయన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కె. మహేశ్, గంగయ్య, అశోక్, మండల అభివృద్ధి అధికారి ఆర్. వేణుగోపాల్‌రావు, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఎస్సై అనూష, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో సీఎం కప్ పోటీల నిర్వహణలో భాగంగా ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలు బుధవారంతో ముగిశాయని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సొల్లు సారయ్య తెలిపారు. ఖోఖో పురుషుల విభాగంలో హుజూరాబాద్ ప్రథమ, చెల్పూర్ ద్వితీయ స్థానం, అలాగే మహిళా విభాగంలో హుజూరాబాద్ ప్రథమ, సిర్సపల్లి ద్వితీయ స్థానం, ఫుట్‌బాల్ పురుషుల విభాగంలో హుజూరాబాద్ ప్రథమ, మైనార్టీ గురుకుల ద్వితీయ స్థానంలో నిలిచాయి.



రామడుగు: సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

'క్రీడలతో స్నేహభావం పెంపు'

రామడుగు: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఎంఈవో వేణుకుమార్, సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, హెచ్ఎం పద్మజ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దత్తాత్రి, టీచర్లు రమేశ్, ఎజాక్, రూపరాణి, వీర్‌పాల్‌రెడ్డి, వెంకటలక్ష్మీ, ఆశాలు, రాజశేఖర్, కనకలక్ష్మి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

జమ్మికుంట: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం నిర్వహించే సర్వేను వేగవంతం చేయాలని కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. పట్టణంలోని 12, 23, 24, 25, 26, 27 వార్డుల్లో బుధవారం సర్వే నిర్వహణ తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వార్డు ఆఫీసర్లు వార్డులోని ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ ,అధికారులు

ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన



ఎంఈవో భూపతి శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

హుజూరాబాద్: పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. పట్టణంలో ఓ ప్రైవేటు విద్యాలయం తిరిగి కొనసాగేలా విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు గడువు ఇవ్వాలని కోరారు. విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాలను మూసివేయడం, సరికాదని పేర్కొన్నారు. విద్యార్థులను వేరే పాఠశాలల్లో చేర్పించడం ద్వారా విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని గడువు ఇవ్వాలన్నారు. అనంతరం ఎంఈవో భూపతి శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించాలి

కరీంనగర్: ఎస్సీ వర్గీకరణ చేపడుతామని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చెంచల నవీన్ డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం నరేశ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు మాదిగ విద్యార్థులు సంఘటితంగా ఉండి, ఉద్యమించాలన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగ విద్యార్థుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, దిలీప్, హరీశ్ పాల్గొన్నారు.

ఎస్సారార్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కరీంనగర్‌సిటీ: ఎస్సారార్ ప్రభుత్వ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్రం, ఫిషరీస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఎంటమాలజీ విభాగంలో సీతాకోకచిలుక రకాలు, వివిధ రకాల కీటకాలు, వర్మి కంపోస్టు తయారు చేసే విధానం తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, జంతుశాస్త్ర విభాగాధిపతి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ.. క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్షంగా చూడటం వల్ల ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. జంతుశాస్త్ర సహాయ ఆచార్యుడు కె.కిరణ్, అధ్యాపకులు రవీందర్‌రావు, సురేందర్ రెడ్డి, కల్పన, సమత ఉన్నారు.



చతర్‌సింగ్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న గంగిశెట్టి రాజు, నాయకులు

నియామకం

హుజూరాబాద్: పట్టణంలోని పలు బూత్ అధ్యక్షులను నియమించినట్లు ఎన్నికల పర్వ్ ఎన్నికల అధికారి దండు కొమురయ్య తెలిపారు. 24, 25, 52 బూత్‌ల అధ్యక్షులుగా గరిగె శివకృష్ణ, చతర్ సింగ్, నీలం రవీందర్ నియామకమయ్యారు. ఈమేరకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజు నియామక ఉత్తర్వులు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, రాజశేఖర్, శక్తి కేంద్ర సహాయోగిలు తూముల శ్రీనివాస్, అంకటి వాసు, గంట సంపత్, మాజీ సర్పంచ్ పంజాల సుధాకర్ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం దుర్శేడ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో కె.రవీందర్ బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పాఠశాల పేయింటింగ్ పనులను పరిశీలించి, రంగుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం జానకీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం



భువనను సన్మానిస్తున్న శ్రీనివాస్, తదితరులు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన చాట్ల భువన గ్రూప్–4 ఫలితాల్లో కమర్షియల్ ట్యాక్స్‌శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించడంతో బుధవారం సరస్వతి స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్లు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

హుజూరాబాద్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఖబ్రస్తాన్ కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి కేటాయించిన స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి పనులు చేపడుతున్నాడని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఆర్డీవో రమేశ్‌కు ఈద్గా, ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్‌ముజాహిద్ హుస్సేన్ వినతిపత్రం సమర్పించారు. ఎస్సారెస్పీ కాలువకు సంబంధించి ఎనిమిది గుంటల భూమిని పాలకవర్గం కేటాయిస్తే పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్‌తో చదును చేయిస్తున్నాడని, వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న దాతలు

ఆధ్యాత్మికం

అన్నదాన ట్రస్టుకు విరాళం

చొప్పదండి: చొప్పదండిలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య కుటుంబ సభ్యులు రూ.1,18,116, చెట్టిపల్లి కళావతి దామోదర్ కుటుంబ సభ్యులు రూ.18,115 విరాళం ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎలిగేటి రాములు, ఐట్ల మల్లేశం, మామిడాల నిరంజన్, చెట్టిపల్లి వెంకటేశ్, దండె లింగన్న, దూస రాము, మల్లేశం, రమేశ్, ప్రకాశ్ స్వాములున్నారు.

రాజాపూర్‌లో అయ్యప్ప మహాపడిపూజ

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి అయ్యప్పస్వామి మహాపడి నిర్వహించారు. అయ్యప్పదీక్షా పరులు, గ్రామస్తులు, గురుస్వామి చింతం సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాపడి పూజ జరిగింది.



సన్మానం చేస్తున్న బీజేపీ నాయకులు

గీతాపారాయణ పాఠకుడికి సన్మానం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో బుధవారం గీతా జయంతిని పురస్కరించుకుని గీతాపారాయణ పాఠకుడు భూపతి శంకరలింగంను బీజేపీ నాయకులు సన్మానించారు. గ్రామంలోని ఆలయాల్లో గీతా పారాయణం చేస్తూ ఆధ్యాత్మికంపెంపొదిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఎస్టీమోర్చా అధ్యక్షుడు సారయ్య, శక్తి కేంద్రం ఇన్‌చార్జి శ్రీనివాస్, సాయిప్రకాశ్ , నాగభూషణం, పార్థసారథి, ఆంజనేయులు పాల్గొన్నారు.



శంకరపట్నం: రాజాపూర్‌లో అయ్యప్పస్వామి మహాపడిపూజ

ఇళ్ల స్థలం కేటాయించాలని దీక్ష

శంకరపట్నం: పేదలకు ఇళ్ల స్థలం కేటాయించాలని మండలంలోని కేశవపట్నంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు బుధవారం రిలే నిరాహార దీక్ష చేశారు. అనంతరం మాట్లాడారు. మొలంగూర్‌లో సర్వేనంబర్ 708, 374లోని ప్రభుత్వ భూమిని గతంలో ఇళ్ల స్థలాలకు కేటాయించగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్నారని, ఆక్రమణకు గురవుతున్న మిగతా ప్రభుత్వ భూమిని అధికారులు విచారణ చేసి స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపడుతున్నందున మొలంగూర్‌లో ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలన్నారు. దీక్షకు అంబేడ్కర్ సంఘం నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మోరె గణేశ్, అంతడ్పుల సతీశ్, భద్రయ్య, రాజయ్య, శ్రీనివాస్,బొజ్జ రవి, తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు